క్లుప్తంగా

గ్రామ కార్యదర్శులకు శిక్షణ తరగతులు



గుంటూరు రూరల్: గ్రామ రెవెన్యూను పెంచేందుకు కార్యదర్శులకు అవసరమైన స్కిల్స్‌ను పెంచేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం నగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శుల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ కార్యదర్శులు గ్రామ రెవెన్యూను పెంచి గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రజల వసతులకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఆర్‌సీ ప్రతినిధి నిరంజన్‌రావు, గోర్లవారిపాలెం గ్రామ కార్యదర్శి ఎంవీ రమణయ్యలు గ్రేడ్ 1, గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో పీఆర్‌డీ శ్రీనివాసరావు, పంచాయతీల కార్యదర్శులు తదితరులున్నారు.

వృద్ధురాలి ప్రాణాలు తీసిన అప్పులు

గుంటూరు రూరల్: అప్పుల బాధతో వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. సీఐ రాంబాబు కథనం ప్రకారం బుడంపాడు గ్రామానికి చెందిన మైనేని కోటేశ్వరరావు, మస్తానమ్మ (61)లు వ్యవసాయం చేసుకుని జీవిస్తుంటారు. ఈ క్రమంలో కొంత అప్పులై మనస్తాపానికి గురైంది. ఇదిలా ఉంటే ఈ నెల 6వ తేదీన ఇంటి నుంచి బయటకు వచ్చిన మస్తానమ్మ తిరిగి ఇంటికి రాలేదు. చుట్టుపక్కల వెతకగా బుడంపాడు కాలవవద్ద మస్తానమ్మ చెప్పులు కనిపించటంతో కాలువలో ఎంత వెతికినా ఫలితం లేకపోయింది. వెంటనే పోలీసులు ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందికి సమాచారం అందించటంతో ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది నాలుగు గంటలు కష్టపడి మస్తానమ్మ మృతదేహాన్ని వెలికి తీశారు. మృతురాలి కొడుకు పూర్ణచంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వపాలన

చేబ్రోలు: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనాలో పెనుమార్పులు తీసుకువచ్చారని, ప్రజల వద్దకే పరిపాలన సాగిస్తున్నారని చేబ్రోలు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. చేబ్రోలు–5 గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద నాలుగున్నర ఏళ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల బోర్డును నాయకులు ఆవిష్కరించారు. గ్రామంలోని సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. జీడీసీఎంఎస్ డైరెక్టర్ కుర్రా పాములు, వేజండ్ల సొసైటీ అధ్యక్షుడు చందు సాంబశివరావు, పార్టీ మండల అధ్యక్షుడు పెదమస్తాన్ వలి, గ్రామ సర్పంచ్ అత్తోట వినీతారాణిలు మాట్లాడారు. గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.బాబురావు, నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ చౌడయ్య, ఎంపీటీసీ ఇంటూరి జయపాల్‌రెడ్డి, అప్పిరెడ్డి, పుల్లారెడ్డి, శ్రీరెడ్డి, కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగనన్న

పొన్నూరు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని ఎంపీపీ భవనం పద్మలీల అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా మండలంలోని దండమూడి గ్రామ సచివాలయంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలతో ప్రదర్శించిన బోర్డును ఎంపీపీ ఆవిష్కరించారు. ముందుగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలకు మంచి చేసే



చేబ్రోలులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు పల్లె నిద్ర చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, నాయకులు సర్దార్, మనోహర్, దాసరి శివరామకృష్ణ, నాగప్రసాద్, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పొన్నూరు పట్టణంలో..

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు ఎంఏ మహమ్మద్ అన్నారు. శుక్రవారం 12, 13 వార్డుల పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వార్డు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బొద్దులూరి రంగారావు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ అమిరినేని సాంబశివరావు, నాయకులు కొల్లేరు శ్రీనివాసరావు, వెంకటరత్నం, మంద్రు. అనిత, గేరా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

గుంటూరు రూరల్: ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నాడని అర్బన్ క్లస్టర్ 2 కన్వీనర్ బండారు శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం 46వ డివిజన్ ఇంచార్జ్ ఆరిక శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక 180వ సచివాలయం పరిధిలో ప్రజలకు జగనన్న ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్టికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కుమ్మర కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, 47వ డివిజన్ కన్వీనర్ జల్లేపల్లి వేణుబాబు, రాచకొండ ముత్యాలరాజు, దుంపాల రాధ, నాగిరెడ్డి, బాపతు సుధాకర్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, చంటి, టి నాగేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ పిల్లి నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, అంకమ్మరావు, వలంటీర్లు, గృహసారథులు, తదితరులున్నారు.

చౌడవరం 26వ డివిజన్ పరిధిలో...

చౌడవరం గ్రామం 26వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ శ్యామల వెంకట రమణాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో అర్బన్ క్లస్టర్ 1 కన్వీనర్ ఏటుకూరి విజయసారథి పాల్గొన్నారు. 191వ వార్డు సచివాలయం పరిధిలో ప్రజలకు జగనన్న ప్రభుత్వం అందించిన రూ. 11 కోట్ల రూపాయల సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంకిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ శ్యామల బ్రహ్మారెడ్డి, సచివాలయం కన్వీనర్‌లు సూరగాని సత్యనారాయణ, ముద్రబోయిన శివ, వేల్పూరి నాగరాజు, వడ్డే రాజశేఖర్‌రెడ్డి, నాయుడు, కోటేశ్వరరావు, శ్రీను, మహేష, సంగీతరావు, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నను గెలిపించుకుందాం

ప్రత్తిపాడు: అలుపెరగకుండా అనునిత్యం ప్రజాశ్రేయస్సుకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి మనమంతా గెలిపించుకుందామని ఎంపీపీ దాసరి అన్నమ్మ అన్నారు. నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులోని గ్రామ సచివాలయం–3లో శుక్రవారం సాయంత్రం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ సచివాలయ పరిధిలో క్లస్టర్ వారీగా జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, లబ్ధిదారులు, డీబీటీ, నాన్‌డీబీటీ ద్వారా చేకూరిన లబ్ధి వివరాలను వెల్లడించారు.

సేంద్రియ కర్బనం పెరిగితేనే ఆరోగ్యకరమైన దిగుబడులు

గుంటూరు రూరల్: నేలలో సేంద్రియ కర్బనం పెరిగితేనే నేల ఆరోగ్యంగా ఉండి పంటలు సక్రమంగా పండి ఆరోగ్యకరమైన దిగుబడులు సాధించవచ్చని మాజీ అగ్రికల్చరల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రామచంద్రం తెలిపారు. శుక్రవారం వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలోగల రైతు నేస్తం ఫౌండేషన్‌లో మూడు రోజులపాటు నిర్వహించనున్న రైతు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సేంద్రియ సాగుతోపాటు పశువులు, కోళ్ళు, మేకలు, గొర్రెలు పెంపకం ప్రాముఖ్యతను వివరించారు.

కార్మికుడు ఆత్మహత్య

గుంటూరు రూరల్: కుటుంబ కలహాలతో కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన జన దీపక్‌కుమార్ తన భార్య మీనాతో కలిసి చౌడవరం గ్రామంలోని కారంమిల్లులో కూలీ పనులు చేసుకుంటూ స్థానికంగా ఉన్న రాజీవ్‌గృహకల్పలో నివశిస్తుంటాడు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. దీపక్ పనికి సక్రమంగా వెళ్ళకుండా తాగుతూ తిరుగుతున్నాడని భార్యాభర్తలు గొడవ పడ్డారు. దీంతో భార్య మందలించిందని మనస్థాపానికి గురైన దీపక్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బిడ్డలను బడికి పంపండి

- కాలనీ బాట పట్టిన ఉపాధ్యాయులు
- బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలంటూ స్పెషల్ డ్రైవ్
- సుమారుగా 108 మంది ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ
- జేసీ ఆదేశాలతో విద్యాశాఖలో చలనం



వైఎస్సార్ కాలనీలో చిన్నారులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవోలు

ప్రత్తిపాడు: జేసీ ఆదేశాలతో మండల విద్యాశాఖ మొద్దునిద్ర వీడింది. స్థానిక వైఎస్సార్ కాలనీలో బడి ఈడు చిన్నారులు అత్యధిక సంఖ్యలో ఉన్నప్పటికీ వారంతా బడిబాట పట్టడం లేదు. ఇదే విషయమై స్థానికులు అనేకమార్లు విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా, పత్రికల్లో కథనాలు ప్రచురితమైనా ఆ శాఖ అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదు. ఈ నేపథ్యంలో మూడు రోజుల కిందట తుపాను ముంపు ప్రాంతాల పర్యటనలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి ఆ కాలనీలోనికి వెళ్లారు. అక్కడ అనేకమంది బడి ఈడు చిన్నారులు ఉండటాన్ని గమనించిన జేసీ మీరంతా బడికి వెళుతున్నారా? లేదా అని ఆరా తీశారు. వారంతా వెళ్లడం లేదని చెప్పడంతో జేసీ డీఈవోతో మాట్లాడారు. దీంతో ఎట్టకేలకు విద్యాశాఖలో చలనం కలిగింది. శుక్రవారం సాయంత్రం ఎంఈవో–1 సీహెచ్ రమాదేవి, ఎంఈవో–2 లీలారాణిలు స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కాలనీలో పర్యటించి బడిఈడు చిన్నారులు ఎంతమంది ఉన్నారంటూ విచారించారు. 108 మంది బడి ఈడు చిన్నారులు ఉన్నారని, వారిలో 21 మంది చిన్నారులు వివిధ ప్రాంతాలకు పొట్టకూటి కోసం వలస వెళ్లారని, మిగిలిన 87 మందిలో పది మంది కూడా పాఠశాలకు రావడం లేదని, ఇక్కడే బడికి దూరంగా ఉంటున్నారని ప్రాథమికంగా నిర్ధారించారు. దీంతో చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మీ పిల్లలను బడికి పంపాలని సూచించారు. కేవలం విద్యతోనే జీవితాలు, కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని తెలిపారు. నేటి నుంచి పిల్లలను బడికి పంపాలని కోరారు. రేపటి నుంచి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కాలనీకి వచ్చి పిల్లలను బడికి తీసుకువెళతారని ఎంఈవో రమాదేవి తెలిపారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్రా

జిల్లా సంయుక్త కలెక్టరు రాజకుమారి

గుంటూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించి వారిలోని నైపుణ్యతలను వెలికి తీసి వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతోందని జిల్లా సంయుక్త కలెక్టరు రాజకుమారి పేర్కొన్నారు. రూరల్ మండలంలోని వెంగళాయపాలెం, చల్లవారిపాలెం సచివాలయాలను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ఆన్‌లైన్లో రిజిస్ట్రేషన్లు సచివాలయాల స్థాయిలో సిబ్బంది ఏ విధంగా చేస్తున్నారో పరిశీలించారు. క్రీడల వారీగా ఖో ఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్ క్రీడలకు సంబంధించి రిజిస్ట్రేషన్లు జట్ల కూర్పును ఏ విధంగా చేస్తున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారికి తగిన సూచనలు చేశారు. క్రికెట్ ఇతర క్రీడలకు సంబంధించి పురుషులు, స్త్రీల జట్లను విడివిడిగా రిజిస్టర్ చేయాలన్నారు. ఖో ఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్ క్రీడలకు సంబంధించి వలంటీర్ల సహాయంతో క్రీడల్లో ఉత్సాహంగా ఉన్న క్రీడాకారులను గుర్తించి వారిని రిజిస్టర్ చేయాలని సిబ్బందికి చెప్పారు. ఆదేవిధంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో ప్రాథమిక వైద్య కిట్లను మెడికల్ స్టాలును ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆదినారాయణ, డీఎల్‌పీవో వి సుజాత, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు ఆరుదల సాంబశివరావు, లలితకుమారి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతీగ్రామ అభివృద్ధే జగనన్న లక్ష్యం

గుంటూరు రూరల్: ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని రూరల్ మండలం జెడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు తెలిపారు. శుక్రవారం చిన్నపలకలూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామంలోని చెరువు చుట్టూ జంగిల్ క్లియరెన్స్, చిన్నపలకలూరు హిందూ శ్మశానవాటిక నుంచి దాసుపాలెం పలకలూరు రోడ్డు వరకూ రైతుల పోలాలకు గ్రావెల్, వెట్ మిక్సింగ్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి నాగరాజు, తోట నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఫార్మా రంగంలో భారత్‌ది ప్రత్యేక స్థానం

- ఏఎన్‌యూ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ అనిత
- చలపతిలో జాతీయ సదస్సు ప్రారంభం



అతిథులను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

గుంటూరురూరల్: ఫార్మా రంగంలో ప్రపంచంలోనే భారతదేశం ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జి.అనిత అన్నారు. నగర శివారు లాం నందున్న చలపతి ఫార్మసీ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి సదస్సును శుక్రవారం ఆమె ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన బయోఫోర్ ఇండియా ఫార్మాసూటికల్స్, సిండి ఫార్మా, విజె ఇన్‌స్ట్రుమెంట్స్ ఐవీవై, ఓవర్‌సిస్, లియో ఓవర్సీస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ నైతిక విలువలకు పట్టం కడుతూ నాణ్యమైన మందులు ఉత్పత్తికి, సరఫరాతోపాటు పేషెంట్ కౌన్సెలింగ్ వరకూ వివిధ రంగాల్లో మన దేశం దూసుకుపోతుందన్నారు. బయోలాజికల్ లిమిటెడ్ సంస్థ జనరల్ మేనేజర్ ధర్మేష్‌పటేల్ మాట్లాడుతూ నావెల్ డ్రగ్ డెలివరీ సిస్టమ్ ద్వారా నూతన పరమాణువులు, ఆవిష్కరణ ప్రక్రియనుంచి నూతన ఔషధాలను తయారు చేయటం ద్వారా ఎన్నో వ్యాధులకు సత్వర చికిత్స అందించవచ్చని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాదెండ్ల రామారావు,చలపతి విద్యాసంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు, సెక్రటరీ కరస్పాండెంట్ వై సుజిత్‌కుమార్‌లు అతిథులను సన్మానించారు.

■ శివాలయంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు

పెదకాకాని: శివాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు అన్నారు. శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో చైర్మన్ అధ్యక్షతన శుక్రవారం పాలకవర్గం సమావేశం జరిగింది. పాలకవర్గం చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు మాట్లాడుతూ కార్తికమాసం పురస్కరించుకుని ఆలయానికి వచ్చే భక్తులందరికీ క్యూలైన్లు ఏర్పాటు, అన్న సంతర్పణ, పారిశుద్ధ్యం మెరుగు పరచడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశం ద్వారా భక్తులకు క్యూలైన్లలో భక్తులకు త్రాగు నీరు, పాలు అందించే విధంగా తీర్మానించారు. శ్రీ చంద్రశేఖర గురుపాదుకాపీఠం విష్ణుభట్ల యజ్ఞరామ కృష్ణా పొండరీక అవధాని వారి పర్యవేక్షణలో ఈనెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ ఆలయ ప్రాంగణంలో సహస్ర చండీయాగములు నిర్వహించేందుకు, నవంబరు మాస జమా ఖర్చులు ఆమోదం తెలుపుతూ తీర్మానించారు.

■ వైభవంగా అమలోద్భవిమాత ఆలయ వార్షికోత్సవం

ప్రత్తిపాడు: మండల పరిధిలోని రావిపాటివారిపాలెం (చినకోండ్రుపాడు) పరిశుద్ధ అమలోద్భవిమాత దేవాలయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. సంఘ పెద్దల సహకారంతో విచారణ గురువులు బాసాని దినేష్ రెడ్డి నేతృత్వంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా గుంటూరు మేత్రాసన రజిత జూబిలి గురువు ఏరువ లూర్దు మర్రెడ్డి హాజరయ్యారు.

■ ప్రతీ ఎకరా నమోదు చేయాలి

కాకుమాను: మిచాంగ్ తుపాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన ప్రతి రైతుని గుర్తించి వారికి నష్టపరిహారం అందించే విధంగా వ్యవసాయ సిబ్బంది కృషి చేయాలని వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ కొత్త అమేష్ అన్నారు.స్థానిక రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు పెదపూడి కపిల్, ఎంపీటీసీ కానుగుల పరమేశ్వరరావు, ఎస్సీసెల్ మండల కన్వీనర్ గేరా పున్నారావు, తహసీల్దార్ జె.ప్రసాదరావు, పొన్నూరు ఏడీఏ వి.రామ కోటేశ్వరి, ఏఓ కె.కిరణ్మయి,రైతులు పాల్గొన్నారు.

■ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

పొన్నూరు: తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషులు అన్నారు. శుక్రవారం మండలంలోని వడ్డిముక్కల, జడవల్లి, ఆలూరు, కొండమూది, తాళ్లపాలెం, కట్టింపూడి గ్రామాల్లో వర్షం కారణంగా తడిసిన వరి పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు మనోహర్, నాగప్రసాద్, షేక్. సర్దార్, నాయకులు పిల్లి మాణిక్యరావు, పలగాని రమేష్, సర్పంచులు పాల్గొన్నారు.

■ గుర్తు తెలియని వృద్ధురాలు మృతి

గుంటూరు రూరల్: గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. సీఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం అమరావతిరోడ్డులోని గోరంట్ల శ్రీ వేంకటేశ్వరాలయం ఎదురుగా గుర్తు తెలియని వృద్ధురాలు సుమారు 55 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండి రోడ్డుపై చనిపోయి పడి ఉందని స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలికి చేరుకున్నామన్నారు.

■ పెదకాకానిలో వర్క్‌షాపు

పెదకాకాని: ప్రతిఒక్కరు సామజిక బాధ్యతతో మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించాలని నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గొళ్లమూడి శేఖర్‌బాబు అన్నారు. పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మాదక ద్రవ్యాల వినియోగం, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్క్‌షాప్ జరిగింది. నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ రమేష్, రాష్ట్ర మహిళా సంరక్షణ కార్యదర్శుల కార్యదర్శి మధులత, సచివాలయ సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శులు, గ్రామ వలంటీర్స్, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్ వాడి టీచర్స్, స్వశక్తి సంఘ మహిళలు పాల్గొన్నారు.